# మల్లెపూలు

బుచ్చిబాబు



మా పెత్తల్లి కొడుకు వివాహ సందర్భంలో నేను, జానకి మొదటిసారి కలుసుగోవడం జరిగింది. నాకు, ఆ అమ్మాయికి యేలాంటి బంధుత్వం వుందో నాకు బాగా తెలియదు. కాని మొదటి రోజునే ఆమె నన్ను "బావా" అని పిలవడం ప్రారంభించింది. అప్పటికి జానకికి పదేండ్లకంటె యెక్కువ వుండడానికి వీల్లేదు. శరీరచ్ఛాయ సాధారణమైనా ఆ పిల్లకళ్ళల్లో మాత్రం మంచి చలాకీ, ఘనమైన ఒదార్పు నాకు కనిపించాయి. నాగరికత సంబంధమైన సౌందర్యాలనీ, పాశ్చాత్యవిజ్ఞానంవల్ల తెచ్చి పెట్టికున్న తళుకునీ చూచి ఆనందించడానికి అలవాటుపడిన నాకు ఆ అమ్మాయిని దేవతలా ఆనాడు యెల్లా పూజించింది యిప్పుడు, తలుచుకుంటే నవ్వు, సిగ్గు కూడా వస్తాయి.

"మల్లెపూలు కొనవు, బావా?" అంటూ, జెడ దారం చివ్వర కడుతూ నా దగ్గర కొచ్చింది.

"దారం కడుతున్నావేం? రిబ్బను లేదూ?"

"రిబ్బనేమిటి?" అని విరగబడి నవ్వింది.

"పెళ్ళికూతురు కట్టుకుందే - అది" అన్నాను.

"అవుతే, నే పెళ్ళికూతుర్ని కానుగా... పెళ్ళికూతురు, మరి, పూలెట్లుగోలేదే?" అంది. నాకు ఆ అమ్మాయితో సంభాషణ చాలాసేపు సాగించాలని వుంది కాని అవకతవక ప్రశ్నలకు సమాధానం యెల్లా చెప్పాలో తోచలేదు. ఇప్పుడైతే చాలా చాకచక్యంతో మాటలు చెప్పి మనస్సులోని రహస్యం చెప్పగలిగేవాడినే. అప్పటికి ఆ అమ్మాయికంటె మూడేండ్లు మాత్రమే దూరంగా జీవితయాత్ర సాగిస్తున్నాను.

ఒక ఘంటలో మల్లెపూలు కొనితెచ్చి జానకి కిచ్చాను.

"మరి, నీకొద్దు, బావా, మల్లిపూలు, బావా?" ఆ ప్రశ్న యెంత అర్ధవిహీనమైనా రెండుసార్లు నన్ను "బావా" అని సంబోదించడంలో నా మీద దానికి వున్న ఆప్యాయం, నాతో మాట్లాడడంలో తను అనుభవిస్తూన్న వుత్సాహపూరితమైన ఆనందం తెలుస్తూనే వున్నాయి. ఒక చిన్న పిల్లకి నాలుగు మల్లెపూలతో అంత ఆనందం సమకూర్చినందుకు పరీక్షలు తెగ ఫేలవుతూవున్నా-మా కుటుంబం అందరిలోనూ తెలివితక్కువ వాడిగా ప్రసిద్ధి చెందినా-నేనూ ఒక గొప్ప కథానాయకుణ్ణిగా భావించుకొని నన్ను నేను అభినందించుకున్నా.

"చెప్పు, బావా... నీకేవి పూలు... చెప్పమ్మా మరి... అంతే... అల్లా అయితే, వెళ్ళిపోతానంతే... వెళ్ళను... వొట్టిది... బావా.."

"నాకొద్దు పూలు, నాకు జుట్టులేదుగా" అన్నాను.

"అవుతే నాకూ వొద్దు, వెధవ బజారుపూలు." అని పూలని తీసి, నలిపి, అవతల గిరవాటేసింది.

2

మూడేండ్లు గడిచాయి. వేసంగి శెలవలకి జానకి వున్న ఊరెల్లాను. ఆనాడు సాయంత్రం నేను తోటలో రామనాధశాస్త్రి కీర్తనలు పాడుతూ కూచున్నాను. అంతవరకూ జానకి నాకు కనిపించలేదు. మనస్సులో ఒక విధమైన ఆరాటం ప్రవేశించడంవల్ల మా వాళ్ళెవ్వరిని జానకి యెక్కడుందని ప్రశ్నించలేదు. వయస్సు, చదువు ఆపాదించిన గర్వంచేత నేనూ తనంతట తానే నా దగ్గరకు రావాలనీ, రాని పక్షంలో దాని ఖర్మం అనీ ఏవేవో పిచ్చి భావాలను తర్కించుకుంటూ ధీమాగా కూర్చున్నాను. పాటలు పాడుతున్నా నాకు తెలియకుండా జానకి తలపులే నన్ను బాధిస్తూన్నాయి. ఇంతలో జానకి ప్రవేశించింది. నేను, ఆనమాలు పట్టలేనంతగా మారిపోయింది. ఇదివరకు వుండీ వుండనట్టుగా వుండే ముక్కుకి కొంత ఆకారం, చక్కటి మొన కలిగాయి. పొడుగైన శరీరంవల్ల కల్గిన ఠీవి నా గర్వాన్ని, ఆత్మస్తుతిని భగ్నంచేసి అనర్హమైన ముగ్దుణ్ణిగా మార్చాయి. శరీరంలోనే యింత మహత్తరమైన మార్పుంటే మాటల్లోను, భావాల్లోను యింకెంత మార్పుంటుందోనన్న చెప్పరాని భయం నాలో ప్రవేశించింది. పాపం, ఆమే, ముందర పలకరించింది.

"స్కూలునించి యిప్పుడే వచ్చాను, బావా!" అంది, తనలో యింత మార్పొచ్చినా "బావా" అని పిలవడంలో, జానకి హృదయంలో అసందర్భమైన అర్ధాలు చదివా. చిన్నప్పుడల్లా కాకుండా నా మీద నిజమైన అనురాగం వుండితీరిందని నేను అర్ధంచేసుకొన్నాను.

"నే వొచ్చానని తెలుసునా నీకు?" అని అడిగాను; ఆమె చెప్పబోయే సమాధానం మీద ధైర్యమైన నాతలంపులు ఆధారపడతాయనుకున్నాను.

"ఆ, మా అమ్మ చెప్పింది. కాని నువ్విక్కడ వుంటావని నే అనుకోలేదు."

"అంటే? అన్నాను- అందులో యేదో నిగూఢమైన భావం వుందన్న తలంపుతో. దీనికి సమాధానం చెప్పకుండా నా ప్రక్కని కూర్చొని జడలోని రిబ్బను విప్పుతూ "నిరుడు, వేసంగికే మా అమ్మా వాళ్ళు మీ వూరు వొద్దామనుకున్నారు.... దానికేం... బావా.... ఏమిటి పద్యాలు పాడుతున్నావు? నాకు నేర్పుతావా?"

"రామనాధశాస్త్రి ప్లేటు పాడుతున్నాను."

"సరే...మా సంగీతం మేష్టారికి రామనాధశాస్త్రి పేరే తెలియదు. బావా...మరిచిపోయా....నాకు మల్లెపూలు కోసిపెట్టవు బావా" అంది కనురెప్పలను పూర్తిగా కండ్లమీదికి దింపి ఆకాశం కేసి చూస్తూ.

అల్లాంటి వ్యక్తిని ప్రాపంచకబంధనాలను సడలించుకుని ఏ హిమాలయపర్వతప్రాంతాలకో, ఏ నిర్జనారణ్యాలకో తీసుకోని పారిపోదామనిపిస్తుంది. శ్రీరాముడు, జానకి అరణ్యావాసం యెంత హాయిగా అనుభవించి వుంటారో వూహించటం, చాలా సులభమని తోస్తుంది. కవులు వర్ణించే బాధ, వున్మాదం అసత్యమైన మోసాలు కావని ప్రేమవాహినిలో పడ్డ నాకు అప్పుడు బాగా స్ఫురించింది.లేచి నేను ఒక్కొక్క పువ్వునే కోస్తుంటే ఆమె అందుకొని పట్టినన్ని తలలో అలంకరించుకోటం, మిగతావి వొడిలో వేసుగోటం జరుగుతున్న అమితోత్సాహకరమైన స్థితిలో, మల్లెపందిరినంటియున్న డొంకలోని ఒక ముల్లు నా బొటనవ్రేలికి గుచ్చుకుంది. ఎక్కువబాధ పెట్టకపోయినా నొప్పి పెట్టినప్పుడు సహజంగా అనే "అబ్బ" అన్నా. కొంచెం రక్తం మాత్రం కారడం ప్రారంభించింది. జానకి ఓ క్షణం క్రితమే "చీకటిపడేదాకా కోస్తూనే వుండు, బావా! నువ్వు కోస్తే పువ్వులు యెక్కడా నలగడం లేదు. పైగా, చెట్లమీద పక్షులు అలికిడికి పారిపోవడమైనా లేదు. ఆఖరికి ఆకులైనా కదలడం లేదు. ఎంత గమ్మత్తుగా కోస్తావు, బావా..."అంది. ఆమధురమైన వుపన్యాసం నా "అబ్బ"వల్ల అరికట్టబడింది. నాకు ముల్లు గుచ్చుగున్నప్పుడు ఆమె చూపిన విచారపూరితమైన ఆతృత, పడిన ఖంగారు చూస్తే నాకు యింకా వొళ్ళంతా ముండ్లు దిగితే బాగుండుననిపించింది. నా బొటనవ్రేలు కోసి, తను తీసుకొని యేదో చేస్తే నా బాధ తగ్గుతుందని ఆమె నమ్మకమేమోననిపించింది నాకు. వెంటనే నా చెయ్యి పట్టుకుని కళ్ళల్లోకి చూస్తూ "అబ్బ" పాపం; చాలా నెప్పిగావుందా బావా?" అంటూ వోణీకొంగు చింపి వ్రేలుకి కట్టింది. జీవితంలో మనం పొందే పరాభవాలకు అట్లాంటి ఓదార్పు, హృదయపూర్వకమైన ఆదరణ వుంటే జీవితయాత్ర యెంత సులభంగా సాగిపోతుందో ననిపించింది. నేను సమాధానం కోసం తడుముకుంటున్నా. జానకి తన చెక్కిళ్ళను నా భుజం మీద ఆనించింది.

"నీ వేలు యింత వేడిగా వుందా? బావా!....నీ సిల్కు, చొక్కా మెత్తగా, చల్లగా యెంతో హాయిగా వుంది" అంది. నా సిల్కు చొక్కాను పాతఫక్కీ అనీ, పల్లెటూరి ఫాషన్ అనీ నాగరికతావిధానాన్ని పాలిస్తున్న కొందరి మిత్రుల విమర్శకి అదివరకు పాలయింది. జానకిలాంటి ఓదార్చే వ్యక్తులు-అనురాగానికి నిజమైన కారణం బట్టలుకాదు హృదయమేనని తెలుసుకునే వ్యక్తులు-వుండకపోతే సంవత్సరానికోసారి మనం మనకు వున్న బట్టలకి నిప్పుపెట్టవలసిన అవసరం వుంటుంది.

"వెధవపూలు" అని పూలని విప్పి నలిపి గడ్డిలో పారేసి"రా, బావా!" అని నా బొటనవ్రేలు తన నోట్లో పెట్టుకుని చప్పరించటం మొదలెట్టింది. నేనేమి ఆటంకపర్చలేదు. ఆ స్వాతంత్రోల్లాసం, స్వేచ్ఛాభావం నాకు అప్పటికి ఆకర్షణీయమైన అనుభవాలే.

"పూలెందుకు పారేశావు?" అన్నాను!"

యేదో మాట్లాడడం లేకపోతే నా వేలుని యివతలకి తీసేస్తుందేమోనని.

"నీ వేలెందుకు తెగింది?"

" నాఖర్మం" అన్నాను.

"అవుతే ఇదీ నా ఖర్మే" అంది. ఆ సమాధానంలో వైరాగ్యం కాని, విడ్డూరంకాని యిమిడి వున్నట్లు నాకు తోచలేదు.

**3**

మరో మూడేండ్లు గడిచాయి.

"నాకీ వెధవ మల్లెపూలు వొద్దంటే, యెందుకు తెస్తారు, రోజూను? మీ కేమన్నా చాదస్తమా యేమిటి?" అంది నా భార్య.

"మల్లెపూలు ఎంత వాసనో యెరుగుదువా? ఆ వాసన అనుభవించేది నేను కాని నీకేం తెలుస్తుంది వాటి మజా?" అన్నా కొంచెం వేళాకోళంగా-యింకా తీవ్రమైన కోపం దానికి రాలేదు కదా అన్న ధైర్యంతో.

" నాకేం తెలుస్తుంది లెండి. ఎవరికి తెలియాలో వాళ్ళకే తెలుస్తుంది.." అంది ఈసడింపుతో.

"అవుతే, నేను రోజూ తెచ్చే పూలని ఏం జేస్తున్నావు?" అని కొంచెం కోపంగా అడిగాను.

"గిరవాటేస్తున్నా వీధుల్లోకి"అంది.

"అవుతే, యెందుకంత కోపం?"

"కోపమేమిటి? నాకవి ఇష్టం లేదు. నాకు గులాబి పూవులే కావాలి. తెస్తే అవి తెండి, లేకపోతే మానెయ్యండి" అంటూ వంటింట్లోకి నిష్క్రమించింది.

ఇందులో నిజమేమిటంటే పెండ్లయిన కొత్తలో మల్లెపూలంటే తనకున్న అయిష్టతను నా ముందెప్పుడూ ఆమె తెలియబర్చలేదు. పాపం-ఏ పువ్వులు తెస్తే అవే పెట్టుకునేది. కాని, కొన్నాళ్ళయ్యిం తర్వాత నాకు, జానకికి చిన్నప్పుడు జరిగిన ప్రణయఘట్టంలో మొదటి భాగం బుద్ధి పూర్వకంగా ఆమెకు చెప్పేశాను. ఆ చెప్పడంలోనూ జానకికి మాత్రమే నన్ను ప్రేమించినట్లు , నేనంతగా యిష్టపడనట్లుకూడా జానకికి మోసం చేసి, నా ప్రేమకు కొంత కృత్రిమం కల్పించి చెప్పడం వల్ల నా భార్యకు జానకి అంటే , ఈర్ష్య రోజు రోజుకు యెక్కువగా ప్రేమిస్తుందనుకున్నానుగాని నిష్కారణంగా జానకిమీద, జానకికి ఇష్టమైన మల్లెపూలనుకూడా ధరించనంత యీర్ష్యా భావం జనిస్తుందని నేను అనుకోలేదు.

ప్రతి భర్త చేసే తప్పులలో, ద్రోహాలలో-కల్పితమైన పూర్వ ప్రణయగాధలు త్రవ్వడం, అందులో సంబంధించిన స్త్రీకి మాత్రం పూర్తి ద్రోహం చేయడం, ఆగాధ సగం సగం చెప్పడం-వొక్కటీ చాలా ముఖ్యమైనది. నిజానికి నాకు పెండ్లయినప్పటినుంచి జానకి నా ఊహా ప్రపంచంలో అంత తరుచు విహారం చేయ్యడం లేదు. ఒక్కొక్కసారి కొన్ని వారాల పర్యంతం జానకిని స్మరించని రోజులు కూడా వున్నాయి. కాని మల్లెపూల విసయంలో, నాభార్య నాతో ఆడిన కలహాల వల్ల జానకిమీదికి నా రహస్య భావాలు పరుగిడటం మొదలు పెట్టాయి. మల్లె పూలు తప్ప మరి యితరాలు ధరించాడానికి వీలులేదని నా పట్టుదల -ధరించనని జానకిని చూడనైనా చూడని నాభార్య పట్టుదల -యేకమై నిష్కళంకమైన, ప్రశాంతమైన మా సంసార జీవన సముద్రంలో ఒక పెద్ద తుపానుని రేపాయి. దినాలు గడిచిపోతున్నా, సంసారానికి ఆధారభూతాలయిన నిరంతర కృత్యాలు జరుగుతున్నా శత్రుత్వానికి జనించిన యిద్దరు వ్యక్తుల అసహాయమైన కలయికలా వుంది·మా సంసారం. మాకు మాటలే లేవు. ఐనా ఒక రోజున నాకోపాన్ని చంపుకుని, అహంభావాన్ని మింగుకుని శాంతి నెలకొల్పి తీరాలనే వుద్దేశంతో " అవుతే, నీజెడకీ, మల్లెపూలు యెంత అందమిస్తాయో యెరుగుదువా?" అన్నాను.

" ఎంతలెండి, మీ జానకి జడలో వున్నంత అందం నాజడలో వుంటుందా?" అంది.

**4**

ఇంట్లో నే పడే ఆవేదనా, నే తలంచే విషాదపు ఆలోచనల తీవ్రతా కొంత తగ్గుతుందన్న వుద్దేశంతోనూ, కొంత నిజంగా జానకి యెట్లా వుందో చూడాలన్న కుతూహలంతోనూ జానకి ఉన్న జాడ తెలుసుకుని వాళ్ళ వూరు బైలు దేరాను. మాకున్న మామూలు ప్రకారం బుట్టనిండామల్లెపూలు తీసికొని యింట్లోకి ప్రవేశించాను. జానకి ప్రక్కగదిలో తలుపు ప్రక్కనే నల్ల చీర కట్టుకుని నిలబడి వుంది. కాని ముఖంలో కళలేదు. కళ్ళల్లో తేజస్సు మొదలేలేదు. తల్లో పూలు లేవు. ముఖాన్ని బొట్టు లేదు. ఆఖరికి ఆ వ్యక్తికి పుట్టుక లక్షణమైన చిరునగవుకూడా లేదు.

ఇంతలో లోపలనుంచి సుందరమ్మ (జానకి తల్లి) యేడుపు వినపడింది. ఏడుపులో ఆమె వెళ్ళబుచ్చిన మాటలవల్ల నాకు సంగతి బోధపడింది కాని, జానకికి పెండ్లి అయినట్టుగాని, పోనీ జానకి భర్త పోయిన విషయంగాని, వుత్తరంద్వారానైనా తెలియపర్చకపోవడం నాకు చాలా ఆశ్చర్యం, విచారంకలగచేసాయి.

" అవును నాయనా, గొప్పవాళ్ళబ్బాయి అని యిచ్చాం, జానకిని... పోనీ చదువుకున్నవాడవని నీకైనా యిచ్చామా..." అని సుందరమ్మ ఓ పెట్టున రాగాలు మొదలెట్టింది.

" దానికేంలెండి దైవం యెంత రాశాడో అంతేనండి, పాపం ఏ జబ్బువల్ల పోయాడండి?" అన్నాను.. నేను కూడా రెండు మూడు కన్నీటి చుక్కలు కార్చడానికి ప్రయత్నిస్తూ. సుందరమ్మ నన్ను చూడలేక కాబోలు లోపలి కెళ్ళిపోయింది. నన్ను ఒక గంట దాకా యెవ్వరూ పలకరించలేదు. జానకివొచ్చి " లే, బావా! భోజనానికి " అంది. " అవుతే జానకి అతను యెప్పుడు పోయాడు? అసలు నాకు నీకు పెళ్ళిఐనట్లే తెలియదే." అన్నాను.

" ఆవిషయం అడగవద్దు బావా! నన్ను" అంది.

పావుగంటవరకు మేం మాట్లాడుకోలేదు.

" నువ్వూ, పెండ్లాంసుఖంగా వున్నారా, బావా? " అంది.

" ఏంసుఖంలే, వల్లకాడు సుఖం-నాకు పెండ్లయినట్లు నీకెట్లా తెలిసింది?"

"నేనామాత్రం వూహించగలను. కాకపోతే, నాకీ గతి పట్టుకుందా? అది కాకపోయినా నీకంటే పెండ్లయింతర్వాత మా గొడవ అక్కర్లేదుగాని, నేను నాకు...." కండ్ల చివర కన్నీటి చుక్కలు మెరిసాయి.

" అట్లా అనకు"... నిజానికి చెప్పవలసి వస్తే ఆపరిస్థితుల్లో పెండ్లి కాలేదని అబద్ధమాడదామనిపించింది. " అల్లాఅనకు... చూడు, యిప్పుడు, మల్లెపూలు యెందుకు తీసుకొస్తాను. మర్చిపోతే, నిన్ను?

" ఇంకెక్కడి మల్లెపూలు? బావా! ..మన జీవితాలు రెండూ మల్లెపూవులతోనే బంధించబడ్డాయి." రెండు బిందువులు రాలి క్రిందపడి చప్పుడు కూడా చేశాయి.

(మిగతా31వ పేజీలో)

తున్నది. ఇలా హోరాహోరీగా సాగుతున్నదీ పోరాటం. ఈ సంగ్రామానికి ముగింపు కనపడటంలేదు. చివరకు ఎలాంటి దుష్ఫలితాలు వస్తాయో? వీళ్ల భవిష్యత్తు ఎలా వుంటుంది? కక్షలు, కార్పణ్యాలు ఇలా పెరిగిపోతే ఏదో ఒక రోజున నడివీధిలో కత్తులు తీసి పొడుచుకుంటే ఎలా మహారాజా!? సమాధానాలు తెలిసీ, చెప్పక పోయావో తల వేయి ముక్కలవుతుంది." భేతాళుడు సీరియస్‌గా వార్నింగు ఇచ్చాడు.

సినిమా ఫీల్డులో కొట్టిన పిండి విక్రమార్కుడు. దాదాసాహెబ్ పాల్కేనుంచి రఘుపతి వెంకయ్యవరకు విక్రమార్కుల మహారాజులవారికి అందరూ గురుతుల్యులే. వారందరి దగ్గరా అన్నిపాఠాలు నేర్చుకున్న విక్రమార్క మహారాజుకు ఆఫ్టరాల్ అరుణాచలం,గరుడాచలం భీకర పోరాటం ఒక సమస్యా? నో ప్రాబ్లమ్ బాస్!

మొదలెట్టాడు విక్రమార్కుడు.

"భేతాళా! అరుణాచలం,గరుడాచలం మధ్య జరుగుతున్న పోరాటంలాంటివి తెలుగు సినీ సీమలో లేకపోయినా, ఈ చరిత్రలు, యుద్ధగాధలు ఇతర భాషల్లో కొత్తేమీ కాదు, ఒక్కసారి శ్రద్ధగా ఆలోచిస్తే అర్థం అవుతాయి. నీవు బాగా ఆశ్చర్యపోయి, ఓపిక లేకపోతే మూర్ఛపోయే రహస్యం చెప్పనా భేతాళా! ఈ మొత్తం మహా సంగ్రామంలో అరుణాచలం, గరుడాచలం తోడుదొంగలు. ఇద్దరూ కలిసి కుట్రపన్ని ఆడుతున్న నాటకమే ఇదంతా. సినీ పరిశ్రమలో రాజభోగాలు, బ్లాక్ మనీ వైభవం బాగా చవిచూసిన అరుణాచలం తన కొడుకును ఫిలిం స్టార్ చేయాలనే తాపత్రయపడ్డాడు. కేవలం లోకం కోసం కలెక్టరనీ, డాక్టరనీ కల్లబొల్లి కబుర్లు చెప్పాడు. అరుణాచలం తన పాతికేళ్ల అనుభవం ఆధారం చేసుకుని తనదో గ్రూపు, తన కొడుకుది మరో గ్రూపు తయారుచేశాడు. పరిశ్రమ మొత్తాన్ని రెండు భాగాలుగా చీల్చాడు. పరిశ్రమలో వున్న నిర్మాతలు,డైరెక్టర్లు, డిస్ట్రిబ్యూటర్లు, ఫైనాన్షియర్లు, ఎగ్జిబిటర్లు, అటో, ఇటో ఏదో గ్రూపులో చేరిపోయారేగానీ తటస్థంగా మిగలలేదు. అరుణాచలం ఇంతటి పన్నాగం పన్నటంలో రహస్యం ఏమిటి? సినిమా హీరో వారసత్వం తన తర్వాత తన కొడుక్కి రావాలి. ఆ ఉద్దేశ్యంతోనే మూడో హీరోకి అంగుళం స్థలం వదల్లేదు. అందుకే చివరకు సినిమాలో ఇద్దరే మిగిలారు. అరుణాచలం, గరుడాచలం! ఇదో ఫెంటాస్టిక్ గేమ్ భేతాళా!" అంటూ విక్రమార్కుడు చెప్పిన సమాధానాలకు భేతాళుడు నిశ్చేష్టుడయ్యాడు. నోటమాట రాలేదు. కళ్లు తిరిగిపోతున్నా భేతాళుడు శవంతోసహా మాయమై చెట్టెక్కడానికి రెడీ అవుతున్న సమయంలో విక్రమార్కుడు మళ్లీ అందుకుని,

"ఆగు భేతాళా! ఈ రహస్యం కూడా వినిపో! నీవు మాయలఫకీరు గురించి చెప్పావు. చీకటి పడగానే మాయలఫకీరు ఒకడు గరుడాచలం ఇంటికి వెళ్లి, గరుడాచలం భార్య చేసిన మర్యాదలు పొంది, గరుడాచలం పిల్లల్ని ఆడించి ముద్దు చేసేవాడు. అంతేగాక గరుడాచలంతో కలసి నాలుగు పెగ్గులు మందూ వేసేవాడు. ఆ మాయలఫకీరు మరెవరోకాదు,మారు వేషంతో వెళ్లిన అరుణాచలమే."విక్రమార్కుడు సగర్వంగా, తన ప్రతిభకు పట్టాభిషేకం చేసే జవాబు చెప్పి ముగించాడు. విక్రమార్కుడికి మౌనభంగం కలిగింది. భేతాళుడు శవంతో సహా మాయమై చెట్టెక్కాడు.

# మల్లెపూలు

(28వ పేజీ తరువాయి)

" ఖర్మఫలం"అన్నాను.

" అవును. ఆనాడు తోటలోనే అన్నాగా నేను . నువ్వు గ్రహించి నాకోసం ప్రయత్నించలేకపోయావు. బావా! నేను స్త్రీని, అంతకంటే యెక్కువ వెలిబుచ్చలేను.

జానకి మాట్లాడటం మానేసింది, మేము నిజమైన బాహ్య ప్రపంచంలోకి తిరిగి ప్రవేశించేటప్పటికి బుట్టెడి మల్లెపూలు కన్నీటిచారలవల్ల తడిసిపోయాయి.

ఆ రాత్రి నాకు కలలో ఆ మల్లెపూలు బుట్టలో కదిలి మాట్లాడాయికూడాను. " నీ విజ్ఞానం, నీ ఔదార్యం నీ బ్రతుకు తెరువు నిష్ప్రయోజనం, తుదకు మల్లెపూల సౌఖ్యం కూడా పొందలేక పోతున్నాను.

## 5

ఒక యేడాది గడిచింది. జానకి భర్త పోయాడన్న వార్త తెలిసినప్పటినుంచి నా భార్య జానకి మీద యిది వరకు తనకున్న యీర్ష్యాభావం మార్చుకొని జాలి తలవడం కూడా ప్రారంభించింది. కాని భర్త పోయాడన్న విషయం నాకు తెలియనప్పుడు కంటే తెలిసింతర్వాత నాకు జానకిని గురించిన ఆలోచన యెక్కువయ్యాయన్న సంగతి మాత్రం నా భార్యకు తెలిసినట్లు తోచదు. ఇది నాకు స్మరింపచేసేందుకే కాబోలు నన్నట్లు మల్లెపూలు మాత్రం నాభార్య పూర్తిగా ధరించటం మానివేసింది. ధరించి తీరాలన్న పట్టుదలా నేను మానేశాను. మల్లెపూలు , వాటివల్ల చెలరేగిన గాధలు ఒత్తిడి వీనికంటే ఇప్పుడు జానకి నా హృదయంలో చాలా తావు ఆక్రమించుకుంటోంది. దానికి కారణం చెప్పలేను. జానకికి మరల వివాహం చెయ్యాలన్న సంఘసంస్కర్తలలో నేనొకడినైనా, ఆ భర్తను నేను అయ్యే పక్షాన్ని అవుతేనే ఆ విధవా వివాహం ఆమోదిస్తాను. జానకిని గురించిన భావాలు నన్ను యీలాంటి స్వార్థమైన, అవినీతికరమైన నిర్ధారణకు తీసుకొచ్చాయి. పోనీ జానకికి వుత్తరం వ్రాసి కనుక్కుందామన్నప్పుడల్లా నాకు భార్యవుందన్న సంగతి జ్ఞాపకం వచ్చి ఆ సాహసకృత్యం మానేవాడిని.

ఇంట్లో కలహాలు లేకపోయినా నా భార్యకు నామీద అసంతృప్తి జనించినందుకు నిర్ధారణ ఆమెకు టైఫాయిడ్ జ్వరం రావడమే. అప్పుడు ఆమెకు వుపచారం నిమిత్తం నే పెట్టిన నౌకర్లకు, వైద్యులకు ఖర్చుపెట్టిన డబ్బు వివరాలు తెలుపుతూ బంధుకోటికి వ్రాసిన కవరు ఉత్తరాలు నిజంగా భార్యమీద ప్రేమ ఉన్న యే భర్తా వ్రాయడు. ఇట్లా చెయ్యడానికి కారణం నా భార్య యెడల నేను చాలా నీతిపరుడనీ, నేను నిష్కళంకమైన యేకపత్నీ వ్రతుడననీ ప్రపంచానికి తెలియజెయ్యాలన్న ఆతురతే. కాని లోలోపల ఈ జ్వరం వల్ల నా భార్య మరణిస్తే నా జీవితం యెంతో సుఖపడుతుందని అనుకుంటున్నాను. అట్లా జరిగేటట్లు అయితే భార్యకు కనపడే ద్రోహం చెయ్యనివాడను అవుతాను-జానకిని వొప్పించి పెండ్లాడి మల్లెపూలూ మాధుర్యం అనుభవించినవాడిని అవుతాను. ప్రతినిత్యము నా భార్య మరణించే వుంటుందని నా తలంపు. నిజంగా మరణిస్తేనా! అబ్బ యెంత బాగుంటుంది!ఈ క్రూరమైన, హేయమయిన ఆలోచనలు నా భార్యకు తెలియవు. ప్రపంచంలో అన్యులకి ఆఖరికి జానకికి కూడా తెలియవు, స్వార్థంకోసం మానవుడు యెంత క్రిందికి రాగలడో నేను ఉదాహరణం. దీన్నే కవులు, కళోపాసకులు ప్రేమ అంటారు.

"పోనీ, నీకు వుపచారం నిమిత్తం జానకిని రమ్మని చెప్పనా? ఇదివరకే నిన్ను చూడాలని చాలా నొక్కి చెప్పింది" అన్నాను ఒక రోజున నా భార్యతో. జ్వరం తీవ్రతలో జానకీ, నేను ఏమైపోతే దానికెందుకు? పాపం అమాయకురాలు.

"అవును రమ్మనండి" అంది.

* * *

జానకి వొచ్చి నాలుగు రోజులయింది. రాత్రిళ్ళంతా నా భార్యకి వుపచారం చేస్తోనేవుంది. పగలు వీలైనప్పుడల్లా మేం యింట్లో మాట్లాడుకుంటూనే వున్నాము.

"చాలా బాధపడుతోంది స్మా. బ్రతకదేమోనని నాకు భయంగా వుంది" అన్నాను - నా ఆత్మని నేను వంచించుకుంటూ. దానికి సమాధానం యేం చెపుతుందో విందామని. నాలాంటి విషమభావం జానకింకా తట్టనట్టు తోస్తుంది. నా భార్య బ్రతుకుతేనే నా సౌఖ్యం అని జానకి మూఢనమ్మకం. అక్కడికి తెగించి అన్నా.

" నా భార్య పోతుందనుకో, అప్పుడు మనం వివాహం...."

"అదేమిటి, బావా! అల్లాంటి కబుర్లు. ఇవ్వాళ నువ్వు మామూలుగా మాట్లాడడంలేదే?" అంది ఆశ్చర్యపడుతూ.

"నీకు తెలియదేమో. చిన్నప్పటినుంచి వుంది నాకీ వుద్దేశం."

"అవుతే, పెండ్లెందుకు చేసుకున్నావు బావా! నా కోసం యెందుకు ప్రయత్నం చెయ్యలేదు."

"పెళ్ళికీ ప్రేమకీ సంబంధం లేదు. బంధుజనుల అంగీకారాలు, తల్లిదండ్రుల యిష్టాలు, ఆస్తి, చదువు, సంఘం కట్టుబాట్లు-వీటిమీద వివాహం ఆధారపడివుంది. ఇవేవి ప్రవేశించకుండా అన్యోన్యంగా వుండే అనురాగమే ప్రేమ. దానికి కారణం, మంచిచెడ్డలు, వినాశము, విరామము లేవు."

"ఇదంతా పుస్తకాలలో చదివా బావా! నిజం కావచ్చు...."

"ఆ...అంచేత పెండ్లిచేసుకున్నవారు ప్రేమించటానికి అర్హులు కారు" అన్నా; దురాలోచన లేకుండా ఉపన్యాసం వేదిమీద.

"అవుతే, మనం పెండ్లి చేసుకోవడం మాత్రం యెందుకు?"

దీనితో నేను వుపన్యాసంవల్లను, తర్కంవల్లను నిర్మించిన ఆశాభవనం నేలకూలింది. నాకు వేరుమార్గం కనబడనందున జానకిని బలవంతంచేసే వుంటాను. చేశానో లేదో తెలియదుగాని చెయ్యాలన్న ఆలోచన వుంది. అది ముఖ్యం. జానకి తిరస్కారం సూచిస్తూ చేసిన చప్పుడు-నా భార్య బాధవల్ల చేసిన మూల్గుడు నన్ను కార్యదూరుణ్ణి చేశాయి. నా కృత్రిమభావం, నా మూఢవశుత్వం, నా స్వార్ధపరత్వదీక్ష జానకి తిరస్కారంలో యెదురుగా, భయంకరంగా కనిపించాయి.

"ఏం చేస్తున్నారు లోపల?" అంది నా భార్య నీరసంగా.

"ఏమీ లేదు."

"లోపలనుంచి నవ్వులు వినపడుతున్నాయి లెండి"

"కాదు. నీ భ్రమ. మేం నవ్వందే."

"ఎందుకు అబద్ధాలు. మల్లెపూల వాసన కొడుతోంటేనే." అవే నా భార్య కడసారి వాక్కులు. నా ప్రవర్తన తర్కంవల్ల మంచిదయినా-అనుభవింపబోయే ఫలం మాత్రం చెడ్డప్రవర్తన యొక్క ఘర్షనలకు మారుమ్రోత.